ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 02.04.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. 2025 వక్ఫ్ సవరణ బిల్లును ఈరోజు లోక్ సభ ఆమోదం కోసం సభకు సమర్పించారు.
2. తెలంగాణ వెనుకబడిన తరగతుల సామాజిక వర్గానికి 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కేంద్ర చొరవ చూపాలని కోరుతూ ఈరోజు కొత్త ఢిల్లీలో ధర్నా ప్రారంభించింది.
3. హైదరాబాద్ కేంద్ర విశ్వ విద్యాలయం ప్రాంగణంలోని కంచ గచ్చిబౌలి లో నాలుగు వందల ఎకరాల్లో ప్రభుత్వం చేపట్టిన పనులన్నింటిని నిలిపివేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.
4. నాగర్ కర్నూల్ జిల్లా, దోమలపెంట శ్రీశైలం ఎడమ కాల్వ సొరంగం వద్ద చేపట్టిన సహాయ చర్యలు 10 నుంచి 15 రోజుల్లో పూర్తవుతాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

**NEW LS-WAQF:**

వక్ఫ్ సవరణ బిల్లు 2025ను ఈరోజు లోక్ సభలో పరిశీలన, ఆమోదం కోసం ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ప్రవేశపెడుతూ కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు... వక్ఫ్ సవరణ బిల్లు కేవలం వక్ఫ్ బోర్డ్ ఆస్తుల నిర్వహణకు సంబంధించిన బిల్లు మాత్రమే అని, ఇది ముస్లిం మత విశ్వాసాల్లో ఎటువంటి జోక్యం చేసుకోదని తెలిపారు. వక్ఫ్ బోర్డ్ ను కలుపుగోలుగా ,

లౌకికంగా మార్చడమే ప్రభుత్వ ఉద్దేశ మని అన్నారు. అలాగే మసీదుల నిర్వహణ కోసం ఈ చట్టం ఉద్దేశించబడలేదని తెలిపారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన ఈ బిల్లు ప్రకారం వక్ఫ్ బోర్డులో వివిధ ముస్లిం శాఖలు , మహిళలు, ముస్లిమేతరులు, ఇతరులకు ప్రాతినిధ్యం ఉంటుందని అన్నారు.

**సౌండ్ బైట్ ... కిరణ్ రిజీజు**

**NSD**

**BC:**

రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు కొత్త ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు. రాజ్యాంగంలోని 24వ అధికరణలోకి కేంద్రం 42 శాతం రిజర్వేషన్లు చేర్చి అమలు చేయాలని బీసీ సామాజిక వర్గం డిమాండ్ చేస్తోంది. రాష్ట్రంలో విద్య, ఉపాధి, రాజకీయాలలో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఒక బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. ఈ నిరసనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సీనియర్ నేతలు హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు. ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసి, డిఎంకె ఎంపి కనిమొళి, ఎన్సీపి శరద్ పవార్ పార్టీ ఎంపి సుప్రియా సూలే, తదితర ఎంపిలు ఈ నిరసనలో పాల్గొన్నారు.

**DESK**

**PIL:**

హైదరాబాద్ కేంద్ర విశ్వ విద్యాలయం ప్రాంగణంలోని కంచ గచ్చిబౌలి లో నాలుగు వందల ఎకరాల్లో చెట్లు నరికే పనులు, గుట్టలు తొలగించే పనులు, తదితర పనులన్నింటిని నిలిపివేయాలని హైకోర్టు ఆపద్ధర్మ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, న్యాయమూర్తి రేణుక యెరాతో కూడిన ధర్మాసనం ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుపై విచారణ

పూర్తయ్యేంత వరకు ఈ స్టే కొనసాగుతుందని చెప్పారు. రేపు కూడా ఈ పిటిషన్ పై విచారణ జరుగుతుంది. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఈ నాలుగు వందల ఎకరాలను వేలం వేసే ప్రతిపాదనను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత పిటిషన్ పై ధర్మాసనం విచారణ చేపట్టింది.

**DESK**

**REPORT:**

మరోవైపు కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ టిజిఐఐసి అక్రమంగా చెట్టు కొట్టివేసి పచ్చదనాన్ని నిర్మూలించినట్లు వచ్చిన వార్తపై వాస్తవాలు తెలియజేయాలని ఈ విషయంలో తీసుకున్న చర్య నివేదికను అందజేయాలని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ రాష్ట్ర అటవీ శాఖను కోరింది. ఈ భూమిలో వన్యప్రాణులకు ముప్పు ఏర్పడిందని, చెరువులు, వైవిధ్యభరిత రాళ్ల గుట్టలు దెబ్బతిన్నాయని దినపత్రికలు, సామాజిక మాధ్యమాల్లో అనేక వార్తలు వెలువడ్డాయని రాష్ట్ర అటవీ అదనపు కార్యదర్శికి పంపిన లేఖలో అడవుల అసిస్టెంట్ ఇన్స్ పెక్టర్ జనరల్ ఎస్ సుందర్ పేర్కొన్నారు. ఈ విషయంలో పార్లమెంట్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు కేంద్ర మంత్రికి ఫిర్యాధు చేశారని పేర్కొన్నారు.

**PN**

**HCU:**

హైదరాబాద్ సమీపం లోని కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లోకి విద్యార్థులు ప్రవేశించకుండా పోలీసులు అడ్డుపడి లాఠీచార్జ్ చేయడంతో హైదరాబాద్ కేంద్ర విశ్వ విద్యాలయంలో ఈరోజు ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనలో 20 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. ఈ భూమిలో శుభ్రం చేసే పనులు కొనసాగుతుండగా, విద్యార్థులు చొరబడేందుకు ప్రయత్నించారు.

**DESK**

**YOUTH PARLIAMENT:**

నేషన్ ఫస్ట్   అనే నినాదం   స్ఫూర్తితో దేశంలోని యువత పనిచేయాలని కేంద్ర యువజన వ్యవహారాలు,  క్రీడల మంత్రి   డాక్టర్  మనసుఖ్ మాండవియ పిలుపునిచ్చారు. కొత్త ఢిల్లీలో ఈరోజు వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్   సమావేశంలో  మాండవీయ ప్రసంగిస్తూ....   మన దేశం  అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో యువత కీలకపాత్ర పోషిం   చాలని  కోరారు. ఈ యువ పార్లమెంట్ కు   దేశంలోని  300  జిల్లాల నుంచి ఎంపికయ్యారని ,  యూత్ పార్లమెంట్ అనేది దేశ ప్రజాస్వామ్య స్వభావాన్ని అర్థం చేసుకోవడానికి    దోహదపడే  ఒక అవకాశం అని అన్నారు.

**సౌండ్ బైట్ ... మాండవియ**

**NSD**

**MAOIST:**

మావోయిస్టుల ఏరివేతకు చేపట్టిన ఆపరేషన్ కగర్ చర్యను ఆపి వేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతి చర్చలకు సిద్ధమని సిపిఐ మావోయిస్ట్ కేంద్ర కమిటి ప్రకటించింది. చత్తీస్ గడ్, మహారాష్ట్ర లోని గడ్చిరోలి, ఒడిస్సా, జార్ఖండ్, మధ్యప్రదేశ్, తెలంగాణలలో భద్రతా బలగాలు కొత్త శిబిరాలు ఏర్పాటు చేసి చేపట్టిన ఈ చర్య మానవ హనన చర్య అని సిపిఐ మావోయిస్ట్ పార్టీ ఒక ప్రకటనలో పేర్కొంది. శాంతి చర్చలకు ముందుకు రావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూల వాతావరణాన్ని కల్పించాలని పార్టీ తరుపున ప్రతినిధి అభయ్ ఈ ప్రకటన వెలువరించినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందిస్తే వెంటనే కాల్పుల విరమణ పాటిస్తామని అభయ్  పేర్కొన్నారు.

**PN**

**SLBC:**

నాగర్ కర్నూల్ జిల్లా, దోమలపెంట వద్ద శ్రీశైలం ఎడమ కాల్వ సొరంగం వద్ద  చేపట్టిన సహాయ రక్షణ పనులు 10 నుంచి 15 రోజుల్లో పూర్తవుతాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దోమల పెంట వద్ద **SLBC** సొరంగ ప్రమాద ఘటన పనులను పరిశీలించిన అనంతరం

ఆయన మీడియాతో మాట్లాడుతూ... వచ్చే రెండున్నర సంవత్సరాల్లో ఖమ్మం, నల్గొండ జిల్లాలకు కృష్ణా నది జలాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. సొరంగం వద్ద సహాయ రక్షణ పనులు వేగంగా జరుగుతున్నాయని, 105 నుంచి 110 మీటర్ల త్రవ్వకాలు పూర్తయ్యాక కీలక ఘట్టం ముగుస్తుందని మంత్రి చెబుతూ...

**సౌండ్ బైట్ ... పొంగులేటి**

కాగా, సొరంగ ప్రమాద సహాయ రక్షణ పనుల్లో 550కి పైగా సిబ్బంది అత్యాధునిక యంత్రాలతో పని చేస్తున్నారని చెప్పారు. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు ఇద్దరి మృతదేహాలను కనుగొన్నారని అంటూ... సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం పట్ల మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

**PTC, NK**

**WEATHER:**

తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో వచ్చే నాలుగు రోజుల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ సూచించింది. అలాగే మరి కొన్ని చోట్ల ఒక మోస్తారు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చు. వచ్చే 24 గంటల్లో రాష్ట్రంలో పొడి వాతావరణం నెలకొంటుంది. ఆదిలాబాద్ లో నిన్న గరిష్టంగా 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

**PN**

**లైబ్రరీ**

పిల్లలందరూ చిన్నతనం నుంచే గ్రంథాలయాలకు వెళ్లే అలవాటు చేసుకోవాలని , రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయ లైబ్రేరి యన్ కమటం మల్లయ్య అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం నిర్వహించి , పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లైబ్రరీయన్ కమటం మల్లయ్య మాట్లాడుతూ...

**సౌండ్ బైట్ ... కమటం మల్లయ్య**

పిటిసి, సిరిసిల్ల

**IPL:**

ఐపిఎల్ క్రికెట్ లో భాగంగా ఈ సాయంత్రం బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు, గుజరాత్ టైటాన్స్ జట్టుతో తలపడుతుంది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఆడిన రెండు మ్యాచ్‌లలో గెలిచిన ఆర్‌సిబి పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో కొనసాగుతండగా, గుజరాత్ టైటాన్స్‌నాల్గవ స్థానంలో ఉంది.

**SDP**

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 2ND APRIL, 2025**
**SDP:HR (Released at 16:10) PAGE NO: 01**

**BC:** The Backward Class (BC) groups from Telangana , under the auspices of the Backward Class Welfare Association National Committee, began their dharna at Jantar Mantar in New Delhi, today. The BC community demanded Centre to implement 42 per cent reservation by including it in the Ninth Schedule of the Constitution. It may be recalled that Telangana Assembly has passed BC Bill, providing 42% reservation for BCs in education, employment, and politics. The BC groups have invited all parties, including the Congress, to join the dharna. State Ministers Konda Surekha, Ponnam Prabhakar, TPCC President Mahesh Kumar Goud, Government Whip Adi Srinivas, Senior Congress leader V Hanumantha Rao and others participated in the protest.AIMIM President Asaduddin Owaisi, DMK MPs Kanimozhi, NCP(SP) MP Supriya Sule, and other leaders also attended the protest and expressed their solidarity. AICC leader Rahul Gandhi, Chief Minister Revanth Reddy and others participated in dharna. DESK 13

**REPORT:** Union Ministry of Environment & Forests has sought a 'factual' and an 'action taken' report on the "illegal" felling and "removal" of vegetation in 400 acres of Kancha Gachibowli in Rangareddy district by the Telangana Industrial Infrastructure Corporation (TGIIC). In a communication to Additional Secretary (Forests) today, Assistant Inspector General of Forests S. Sundar stated that there have been various reports in the print and social media alleging damage to wildlife found in the said land, its lakes and unique rock formation. He said Union Minister concerned too had received representations from Members of Parliament and other public representatives on the matter, hence official concerned has been asked to take legal action under Indian Forest Act, Wildlife Protection Act. PN 10

**SEED FESTIVAL:** Agricultural experts have called for organising an annual seed festival to restore lost glory of farmers' seed freedom and control over their seeds. Telangana's first seed festival is being conducted from 4th to 6th of this month at The Earth Center at Anmaspally Village of Kadthal Mandal in Rangareddy district. Hyderabad by the Council for Green Revolution and Bharat Beej Swaraj Manch. President of Sahaja Samrudha, G. Krishna Prasad said on the occasion that the responsibility of preserving the indigenous seed heritage was passed on by ancestors to one generation after another. The festival aims at showcasing the richness of traditional seeds and promote sustainable agricultural practices. PN 9



**ZERO SCRAP:** South Central Railway accomplished a significant achievement in the 'Mission Zero Scrap' by registering 501.72 crore rupees which is the highest ever revenue through sale of scrap during the financial year 2024-25. The zone has surpassed the target set by Railway Board i.e., 430 crore rupees for the financial year and has recorded an increase in revenue as compared to previous financial year. General Manager, SCR Arun Kumar Jain said it has been spearheading in optimal utilization of resources by mobilising scrap sales and undertaking sales through e-auction conducted online through Indian Railways E-Procurement System (IREPS) portal, stated. PN

**HCU:** Tensions escalated in University of Hyderabad (UoH) campus today as police resorted to a lathi charge to prevent students from entering 400 acres of land in Kancha Gachibowli. At least 20 students sustained injuries during the incident. The students were allegedly heading toward the disputed site where clearance work was underway. However, before the students could reach, the police used force on them. Around 20-30 students were injured," said one of the students. DESK 8

**MAOIST:** The Communist Party of India (Maoist) Central Committee has expressed its readiness for peace talks with the Central and State governments if they stop the ongoing 'Operation Kagar', what it termed as genocide, in Chhattisgarh, Maharashtra (Gadchiroli), Odisha, Jharkhand, Madhya Pradesh and Telangana, and setting up of new camps as part of the 'military offensive' by the security forces. In a statement purportedly issued in the name of the outlawed CPI (Maoist) Central Committee today its spokesperson Abhay said putting forward the peace talk proposals, the Central and State governments to create a conducive atmosphere for peace talks. He said if the Central and State governments positively respond to these proposals, the party will immediately announce a ceasefire.

**WEATHER:** Indian Meteorological Centre has forecast thunderstorms accompanied by lightning and gusty winds at isolated places in Telangana over the next four days. According to its daily weather report issued today, light to moderate rain or thundershowers are also likely at isolated places in the State during this period. Over the past 24 hours, dry conditions were observed across Telangana. The highest maximum temperature of 41 degrees Celsius was recorded in Adilabad yesterday, the report added.



**NEW LS-WAQF:** The Waqf (Amendment) Bill 2025 has been moved in the Lok Sabha for consideration and passing today. Union Minority Affairs Minister Kiren Rijijju moved the bill saying that it has nothing to do with the religious practice of Muslim and it only deals with the properties related to Waqf Boards. He said the government wants to make the Waqf Boards inclusive and secular. He also added that the legislation is not intended for management of Masjid. The Minister said, as per the present bill, the Waqf Boards will have representations of different Muslim sects, women and non-Muslims and others. He accused the opposition of misleading people over the Bill. Earlier in the day, Minority Affairs Minister Kiren Rijiju has said that Waqf Amendment Bill is in the interest of the country. Speaking to media in New Delhi today, Rijiju criticized those who are opposing the bill saying that they are doing it for political reasons. **(S/B- Kiren Rijiju) NSD 12**

**HAJ:** The Hajj Committee of India has set tomorrow as the last date for pilgrims to pay the third and final installment of their Haj expenses. Payments will not be accepted after this date, and those who fail to pay will be removed from the final

list. Pilgrims can pay the amount at counter numbers 28, 29, and 30 of the State Bank of India, Koti Main Branch, in cash. They must carry Aadhaar and PAN cards. Arrangements for Makkah, Madinah, Mina, Arafat, and Muzdalifah will be finalized after April 3. **(ONLY URDU) TIRMIZI 7**

**YOUTH PARLIAMENT:**Union Youth Affairs and Sports Minister Mansukh Mandaviya has called upon the youth of the country to work with the spirit of nation first. Addressing the Viksit Bharat Youth Parliament in New Delhi today, Dr Mandaviya said, the youth of the country will play an important role in making India a developed country. He said these youths have been selected from 300 districts of the country and Youth Parliament will give an opportunity to understand democratic nature of the country. (**Bite - Mansukh**). The Youth Affairs and Sports Ministry is organizing the Viksit Bharat Youth Parliament. NSD 8

**IPL:** Royal Challengers Bengaluru take on Gujarat Titans in an exciting Indian Premier League clash this evening at the M Chinnaswamy Stadium in Bengaluru. It’s a clash that pits table toppers RCB, who have won both their games so far this season, against fourth-placed Gujarat Titans. The Royal Challengers Bengaluru side has been in form with the bat so far. SDP 5



**SLBC:** State Revenue Minister Ponguleti Srinivasa Reddy said relief work related to the accident in the Srisailam Left Bank Canal (SLBC) tunnel at Dommalapenta in Nagarkurnool district will be completed within 10 to 15 days. He said Nalgonda and Khammam districts will benefit from Krishna River waters in another two and a half years. After inspecting the SLBC tunnel accident site at Dommalapenta, the minister addressed reporters today. He stated that relief efforts in the tunnel are progressing rapidly and added that the critical stage of the operation will be reached once excavation of another 105- 110 meters is completed. **(SOUNDBITE)** The minister said currently around 550-560 personnel are engaged in rescue operations using advanced equipment. So far, two bodies have been recovered from the incident. Expressing deep regret over loss of lives, Minister emphasised the government's commitment to completing relief efforts swiftly. PTC/NK 12

**PIL:** The PIL bench of the Telangana High Court comprising acting Chief Justice Sujoy Paul and Justice Renuka Yara today issued directives staying all work, including felling of trees or any other action, on the disputed 400 acres of land at Kanche Gachibowli on Hyderabad Central University campus. The stay is till the hearing is completed. The hearing will continue tomorrow also. The bench had

taken up hearing of the case after a PIL pertaining to the proposed act of the State government in putting up 400 acres at Kanche Gachibowli in Serilingampally mandal for auction through the Telangana Industrial Infrastructure Corporation (TGIIC). DESK 9

**HEADLINES**

1. The Waqf (Amendment) Bill 2025 has been moved in the Lok Sabha for consideration and passing today.
2. The Backward Class (BC) groups from Telangana, begins its dharna at Jantar Mantar in New Delhi, today.
3. PIL bench of Telangana High Court today issues directives staying all work on the disputed 400 acres of land at Kanche Gachibowli on Hyderabad Central University campus
4. State Revenue Minister Ponguleti Srinivasa Reddy says relief work at the accident site of Srisailam Left Bank Canal (SLBC) tunnel at Dommalapenta in Nagarkurnool district will be completed within 10 to 15 days.

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 2ND APRIL, 2025**
**SDP:HR (Released at 17:34) PAGE NO: 05**

**ORDER**

NEW LS WAQF – BC – PIL – REPORT - HCU

**BREAK**

– MAOIST — YOUTH PARLIAMENT – SLBC - WEATHER –-– IPL -– SEED FESTIVAL - HAJ - ZERO SCRAP – OTHER ITEMS IF ANY....